క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు

చీరాల అర్బన్: ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ఐ.బాబూరావు అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్‌లో గుండె జబ్బులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గుండెపోటుకు గురైతే ప్రథమ చికిత్సగా సీపీఆర్‌ను ఏ విధంగా చేయాలనే అంశంపై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సాల్మన్, ఉపాధ్యాయులు వై.గాంధీ, భానుచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా నాగశ్రీను బాధ్యతల స్వీకరణ



నాగశ్రీను, ఎస్సై

యద్దనపూడి: యద్దనపూడి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉయ్యాల నాగశ్రీను శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ఎస్సైకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషిచేస్తానని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం



ఆకుకూరల మొక్కలు నాటుతున్న మహిళలు

వేటపాలెం: మహిళలు ఇంటి పెరటిలో తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం వచ్చే రకరకాలు ఆకు జాతి మొక్కలు సాగు చేసుకోవాలని ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ సూచించారు. స్థానిక అంబేడ్కర్ నగర్ రైల్వే స్టేషన్ కోట ఎస్టేట్ వద్ద గల 20 సెంట్ల స్థలంలో అన్ని రకాల కూర జాతి, గడ్డ జాతి, ఎర పంటలను రోల్ ఆఫ్ బోర్డర్ క్రాప్ ద్వారా సాగు చేసుకునే విధానంపై శనివారం అవగాయన కల్పించారు. మహిళలు, రైతులు ఇటువంటి రకాల పంటలు సాగు చేసుకోవడం ద్వారా అదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, ఎం శ్రీనివసరావు, వి అనురాధ పాల్గొన్నారు.

425 మందికి వైద్య పరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

చినగంజాం: మండలంలోని సంతరావూరు పీహెచ్‌సీ పరిధిలోని గొనసపూడి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 425 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. వైద్యాధికారి కీర్తి సరోజ్ ఆధ్వర్యంలో గుండె, ఎముకలు, గైనకాలజిస్టు, దంత, గొంతు, తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం 45 మందికి చీరాల, ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు బి. నాగేంద్ర, షణ్ముకశ్రీ, రవిప్రకాష్, సీడీపీఓ టి.ఝాన్సీ, చింతగుంపల సొసైటీ అధ్యక్షుడు మార్నెళ్ల రామకృష్ణ, 104 డీఈఓ పాదిలి రాఘవ, హెచ్‌ఈ వెంకటరమణ, హెచ్‌ఎస్ శ్రీధర్, హెచ్‌వీ వరదానం, ఏఎన్‌ఎమ్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా టీటీడీ ప్రచార రథం ఊరేగింపు

వేటపాలెం: తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేంకటేశ్వరస్వామి ప్రచార రథం వేటపాలెం వీధుల్లో వైభవంగా ఊరేగింపు శనివారం నిర్వహించారు. స్వామివారికి గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం ప్రచార రథం వెంట వచ్చిన వారికి హనుమాన్ చాలీసా పుస్తకం, బంగారు పూత వేసిన డాలర్లు ఉచితంగా అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పంగులూరులో స్వచ్ఛతాహీ సేవా

జే.పంగులూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్సీసీ అధికారిణి దాట్ల శాంతి అన్నారు. మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో శనివారం ఎన్‌సీసీ విద్యార్థులచే స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను నీటితో కడిగా శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో ప్రతి వీధి తిరిగి శుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, పంచాయతీ కార్యదర్శి లాం సునీత, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- జగనన్న ఆరోగ్య సురక్ష రోగులకు వరం
- కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్సీ సునీత
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, నియోజకవర్గ ఇన్‌చార్జులు ఆమంచి, వెంకటేష్.

ప్రజారోగ్యమే సీఎం జగన్ లక్ష్యం



ఆరోగ్య సురక్ష కాంపులో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్సీ సునీత



పర్చూరు పార్టీ కార్యాలయం వద్ద క్యాంప్ ప్రారంభించి మాట్లాడుతున్న ఆమంచి



పమిడిపాడులో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



వృద్ధులకు కళ్ల జోళ్లు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

అద్దంకి/మేదరమెట్ల: ప్రజా రోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. ఆయన శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గొర్లమెట్టలోని యూపీహెచ్‌సీలో నిర్వహించిన క్యాంపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజా రోగ్యం కోసం ప్రభుత్వం అహర్నిషలు ఆలోచిస్తోందన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా వివిధ రకాలైన జబ్బులకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. ఇంటింటి డాక్టర్ కార్యక్రమం ద్వారా రోగులకు ఇంటి వద్దే సేవలు అందించడంతోపాటు, ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రజలంతా తమ ఆరోగ్యం కాపాడుకోవడం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, పూనూరి నరేంద్ర, మున్సిపల్ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

✎ కొరిశపాడు మండలంలో పమిడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఐసీడీఎస్ పీడీ ఉమ, సీడీపీవో కృష్ణకుమారి, ప్రాసంగులపాడు పీహెచ్‌సీ డాక్టర్‌లు అనీష్, శశికళ, స్పెషలిస్ట్ డాక్టర్లు ఎస్ రాజేష్, పీ.పృథ్వీ, మాజీ సర్పంచ్ రావి శ్రీధర్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

✎ బల్లికురవ మండలం కొప్పరపాలెం గ్రామంలో జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య జేఏఎస్ క్యాంప్‌ను ప్రారంభించారు. క్యాంపులో భాగంగా 307 మందికి పరీక్షలు నిర్వహించారు. ఐదుగురికి ఆరోగ్యశ్రీ వైద్యశాలకు రిఫర్ చేశారు. మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, వైద్యాధికారులు, రమీజ్ అహమ్మద్, మమత, సౌధన్య అనిల్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, మండల రెండో ఉపాధ్యక్షురాలు ఆదెమ్మ, సర్పంచ్ అమల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన పథకం..

పర్చూరు (చినగంజాం)/మార్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అద్భుతమైన పథకమని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ప్రతి ఇంటికీ వచ్చి రోగులకు ఏడు రకాల పరీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఇలాంటి పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. శనివారం ఆయన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష పథక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య కార్యకర్తలను అడిగి వివిధ రకాల రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే జగనన్న లక్షమన్నారు. రాష్ట్రంలోని కోటి 56 లక్షల కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలనేదే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమన్నారు. దాని కోసం ఐదు లక్షల మంది ఆరోగ్య నిపుణులు పనిచేస్తున్నారన్నారు. 45 రోజుల పాటు ఐదు దశల్లో జరిగే ఈ ప్రక్రియలో రోగులకు ఆయా గ్రామాల్లో నిర్దేశించిన ప్రాంతాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, యద్దనపూడి జడ్పీటీసీ లక్ష్మీనారాయణమ్మ, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, నాయకులు తోకల కృష్ణమోహన్, కోట హరిప్రసాద్, ముప్పాళ్ల రాఘవయ్య, ఉమ్రాన్, బండారు ప్రభాకరరావు, తులసి నాగమణి, గోపతోటి బాబూరావు, జంగా అనీల్, గాదె సురేష్, బిరుదు నాగేంద్ర, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

✎ మార్టూరు మద్ది సత్యన్నారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మెడికల్ క్యాంప్‌ను ఆమె ప్రారంభించి సిబ్బంది, ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో మార్టూరు గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాబాయి, ఎంపీపీ భూక్యా శాంతిబాయి, ఎంపీడీఓ కృష్ణకుమారి, ప్రత్యేకాధికారులు వెంకటశ్రీనివాసరావు, శ్రీనివాసరావు, తన్నీరు శ్రీనివాసరావు, వైద్యులు ఆశోక్‌రెడ్డి, రేష్మా సుహాన, డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రావ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకే వైద్య పరీక్షలు..

వేటపాలెం/చీరాల టౌన్: ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కాంపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు ఆరోగ్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగీ ఇతర పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహిస్తారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఎమ్మెల్సీ పోతుల సునీత క్యాంపును సందర్శించి బీపీ పరీక్షలు చేయించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇళ్ల వద్దనే వైద్యులు పరీక్షిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆరోగ్య సురక్ష ప్రత్యేక అధికారి జే దెబోరా, ఎంపీడీఓ రూతమ్మ, ఏపీఎం శ్రీనివాస్, వైద్యాధికారి శ్యాంసన్, వేటపాలెం మండల జేసీఎస్ ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మారుబోయిన పాపారావు, శర్మ, పాకల శ్రీను, చింతలపూడి తులసిరామ్, జమ్మి బాబీ, మారుబోయిన గోపీ, బుర్ల శివ, జమ్మి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ బాలరాజు, బాలకృష్ణ, అంజలిదేవి తదితరులు పాల్గొన్నారు.

✎ చీరాల మండలంలోని దేవినూతల గ్రామ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమానికి నియోజకవర్గ జగనన్న సురక్ష ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి సత్తార్, ఎంపీడీవో నేతాజీ అధ్యక్షత వహించగా వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి, కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, ఏపీఎం సుబ్బారావు,సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

168 మందికి వైద్య పరీక్షలు..

యద్దనపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మోగా వైద్యశిబిరంలో 169 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ కృష్ణకుమారి, వైద్యాధికారి సుభాషిణి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎస్. మోహన్‌రావు, సర్పంచ్ షేక్ మస్తాన్‌బీ, వైద్య నిపుణులు లక్ష్మిగౌరి, వంశీకృష్ణ, సుభాష్, వీరేంద్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల రూరల్: చీరాల మరియమ్మపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలోని వైద్య ఆరోగ్య సిబ్బంది మరియమ్మపేట, జయంతిపేట, ఉజిలిపేట, జక్కావారి వీధుల్లోని ఇంటింటికి తిరిగి మలేరియా యూనిట్ ఆఫీసర్ సీహెచ్ శేషుబాబు వైద్య సేవలు అందించారు.

జే.పంగులూరు: ఎంపీపీ తేళ్ల నాగమ్మ ఆధ్వర్యంలో రామకూరు గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, వైద్యులు శివచెన్నయ్య, ఎంపీడీఓ రామాంజినేయులు, గ్రామ నాయకులు అడ్డగడ అంజనేయులు, గాదే బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు చేయించుకుంటున్న ఆమంచి కృష్ణమోహన్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వెంకటేష్



అద్దంకిలో సురక్ష క్యాంపును ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



చీరాల: మరియమ్మపేటలో ఇళ్లవద్దనే వైద్య సేవలందిస్తున్న సిబ్బంది



రామకూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



అనంతవరంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మార్టూరులో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ



కొప్పరపాలెంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



వృద్ధురాలికి నమస్కరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం ముక్తేశ్వరం సచివాలయ పరిధిలోని సూరేపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాల్లో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ యువకులు, మహిళలు, వృద్ధులను పలకరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, స్థానిక నేతలు ఎం. వెంకటేశ్వర్లు, కె. శంకరరెడ్డి, బీ. చిరంజీవి, కె. శివారెడ్డి, ఏ. వెంకయ్య, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ నిర్వాహకులపై జడ్జి ఆగ్రహం



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి శాంతి

యద్దనపూడి: హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రం యద్దనపూడిలోని బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో న్యాయసేవాధికార సంస్థ, పర్చూరు వారి ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. యువతులు మోసపూరితమైన మెసేజ్‌ల పట్ల ఆకర్షితులై జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం హాస్టల్‌లోని తరగతి గదులను, వంటశాలను, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో మురుగునీరు నిలిచి ఉండటాన్ని గమనించి నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీలా, ఏఎస్సై శేష సాయి, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ



పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

యద్దనపూడి: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం రైతులకు వరం లాంటిదని తహశీల్దారు వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జాగర్లమూడి గ్రామంలో లబ్ధిదారులకు శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామంలోని 1300 మంది రైతులకు పట్టా పాస్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో కాలేషావలి, పంచాయతీ కార్యదర్శి శరత్, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవాల పెంపకంలో జాగ్రత్తలు అవసరం



పశుపోషకులకు దాణా అందిస్తున్న విజయ్‌ప్రకాష్

చీరాల టౌన్: వ్యవసాయం తర్వాత అధికంగా ఆధారపడి జీవిస్తున్న పాడి పశువుల పెంపకంలో, జీవాల ఆరోగ్యం పట్ల పశుపోషకులు జాగ్రత్తగా ఉండాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయ్‌ప్రకాష్ సూచించారు. మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయతీలో బాపట్ల ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో భాగంగా శనివారం కావూరివారిపాలెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 55 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 19 గొర్రెలు, 18 గేదెలకు నట్టల వ్యాధి నివారణ మందుల ఉచితంగా అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటుగా క్రమం తప్పకుండా చూడి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ విమల బీరా, బ్లెస్సీ సాగర్, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



భూమి పూజ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వేటపాలెం/చీరాల: నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండలం పరిదిలోని కొత్తపేట పంచాయతీ పరిధిలోని వడ్డే సంఘంలో రూ. 10 లక్షలతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డుకి కరణం వెంకటేష్ శనివారం భూమి పూజచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ చుండూరి వాసు, గవిని మురళి, గవిని అశోక్, దేవరపల్లి బాబూరావు, జంగం మహేష్, పీటర్, డీఈ శేషయ్య పాల్గొన్నారు. కొత్తపేట పంచాయితీలో ప్రసాద్‌నగరంలో 12వ వార్షిక వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్ షేక్ కబీర్, పాకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలాధ్యక్షుడికి సన్మానం



కాలేషావలిని సన్మానిస్తున్న నాయకులు

మార్టూరు: వైఎస్సార్ సీపీ మార్టూరు మండల అధ్యక్షుడిగా మూడోసారి నియమితులైన పఠాన్ కాలేషావలిని మండల నాయకులు శనివారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలేషావలి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థానిక నాయకులు కాలేషావలిని ఘనంగా సన్మానించారు.

ఆగిఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

మేదరమెట్ల: జాతీయ రహదారి పక్కన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈఘటన కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రోత్ సెంటర్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. కృష్ణపట్నం పోర్టు నుంచి తెలంగాణా రాష్ట్రం నేలచెరువుకు వెళ్తున్న లారీ తిమ్మనపాలెం వద్దకు వచ్చే సరికి తీవ్రంగా వర్షం పడుతుండటంతో లారీని డ్రైవర్ రోడ్డు పక్కన ఆపుకున్నాడు. ఈక్రమంలో తమిళనాడు నుంచి వస్తున్న లారీ వెనుక నుంచి వచ్చి ఆపిఉన్న లారీని ఢీకొంది. దీంతో వెనుక నుంచి ఢీకొన్న లారీ డ్రైవర్‌కు కాలికి రక్తగాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్‌ను 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.